చేవెళ్లలోని ఫరా ఇంజినీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఉపాధ్యాయులు, మున్సిపల్ ఉద్యోగులు





ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న టీచర్

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## నేడు అసెంబ్లీ ఎన్నికలు

- రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో బరిలో ఉన్న అభ్యర్థులు 209 మంది
- అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్న 35,23,219 మంది ఓటర్లు
- మొత్తం 3,453 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు • విధుల్లో 15,212 మంది సిబ్బంది
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ • అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా ఎన్నికల యంత్రాంగం

రంగారెడ్డి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 8 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా.. 209 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 35,23,219 మంది ఓటర్లు అభ్యర్థుల భవిష్యత్తును తేల్చనున్నారు. ఓటింగ్ కోసం 3,453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 15,212 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నది. 5,483 కంట్రోల్ యూనిట్లు, 9,943 బ్యాలెట్ యూనిట్లు, 5,389 వీవీ ప్యాట్లను ఎన్నికల కోసం వినియోగిస్తున్నారు. 1,541 సమస్యాత్మక కేంద్రాలు ఉండగా ..2,990 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, మరో 822 కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ట నిఘాను ఉంచుతున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసింది.

**పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామగ్రి :**

ప్రతి నియోజకవర్గంలోనూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ఎన్నికల సిబ్బంది సామగ్రితో వాహనాల్లో బయల్దేరి బుధవారం రాత్రి వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. 13 శాఖలకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించగా.. ఇప్పటివరకు బ్యాలెట్ ఓట్లను వినియోగించుకోని వారి కోసం డిస్ట్రిబ్యూషన్ సెం టర్లల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 5.30 గంటలకే మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోలింగ్ జరిగిన తర్వాత ఉద యం ఏడు గంటలకు సాధారణ పోలింగ్ ప్రక్రియ మొదలు కానున్నది. జిల్లాలో 3,453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా..దివ్యాంగులు, మహిళలు, యువతకు మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పో లింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా (రిజర్వు) బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను అందుబాటులో ఉంచుతున్నారు. మైక్రోఅబ్జర్వర్లు 283 మంది, పీవోలు3,803 మంది, ఏపీవోలు 3,803, వోపీవోలు 7,606 కలుపుకొని మొ త్తం 15,212 మంది ని పోలింగ్ విధుల కోసం ర్యాండమైజెషన్ ద్వారా బాధ్యతలు కేటాయించారు. 20శాతం మంది రిజర్వ్‌డు సిబ్బందినీ అందుబాటులో ఉంచారు. 1,541 సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు చర్యలను చేపడుతున్నారు. 2,990 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా, మరో 822 కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల ప్రక్రియను ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు ఐడీ లేకుంటే వేరే ఇతర 12 రకాల ఐడీ కార్డులకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది.

**జిల్లాలోని బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలు**

| నియోజకవర్గం | బరిలో ఉన్న అభ్యర్థులు |
|---|---|
| ఇబ్రహీంపట్నం | 28 |
| ఎల్బీ నగర్ | 48 |
| మహేశ్వరం | 27 |
| రాజేంద్రనగర్ | 25 |
| శేరిలింగంపల్లి | 31 |
| చేవెళ్ల | 12 |
| కల్వకుర్తి | 24 |
| షాద్ నగర్ | 14 |
| మొత్తం | 209 |

**జిల్లాలోని**
**మొత్తం సెగ్మెంట్లు : 8**

- బరిలో ఉన్న అభ్యర్థులు : 209మంది
- మొత్తం ఓటర్లు: 35,23,219 మంది
- పురుషులు : 18,22,366 మంది
- స్త్రీలు : 16,99,600 మంది
- ఇతరులు : 1,253 మంది
- పోలింగ్ కేంద్రాలు : 3,453
- బ్యాలెట్ యూనిట్లు : 9,943
- సమస్యాత్మక కేంద్రాలు : 1,541
- ఎన్నికల సిబ్బంది : 15,212 మంది
- పోలింగ్ అధికారులు : 3,803 మంది
- కంట్రోల్ యూనిట్లు : 5,483
- మైక్రో అబ్జర్వర్లు : 283 మంది
- వీవీప్యాట్లు : 5,389

**రంగారెడ్డి జిల్లా ఓటరు జాబితా ఇలా..**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | మహిళలు | పురుషులు | థర్డ్ జెండర్స్ | ఎన్‌ఆర్ఐ ఓటర్లు | సర్వీస్ ఓటర్లు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ఇబ్రహీంపట్నం | 343 | 16,786 | 1,65,760 | 37 | 19 | 55 | 3,27,657 |
| ఎల్బీనగర్ | 573 | 2,84,024 | 3,09,557 | 131 | 12 | 50 | 5,93,774 |
| మహేశ్వరం | 542 | 2,65,307 | 2,81,203 | 67 | 59 | 77 | 5,46,713 |
| రాజేంద్ర నగర్ | 542 | 2,78,898 | 3,02,995 | 44 | 84 | 93 | 5,82,114 |
| శేరిలింగంపల్లి | 638 | 3,43,875 | 3,88,482 | 149 | 27 | 54 | 7,32,587 |
| చేవెళ్ల | 298 | 1,29,370 | 1,32,631 | 04 | 05 | 74 | 2,62.084 |
| కల్వకుర్తి | 262 | 1,19,062 | 1,22,693 | 07 | 01 | 135 | 2,41,898 |
| షాద్‌నగర్ | 255 | 1,17,278 | 1,19,045 | 15 | 0 | 54 | 2,36,392 |
| మొత్తం | 3,453 | 16,99,600 | 18,22,366 | 454 | 207 | 592 | 35,23,219 |

చేవెళ్లలోని ఫరా ఇంజినీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు





షాద్‌నగర్‌రూరల్ : ఈవీఎంలు, వీవీప్యాట్లతో పోలింగ్ బూత్‌లకు బస్సులో వెళ్తున్న అధికారులు, సిబ్బంది



ఇబ్రహీంపట్నం : ఈవీఎంలు, వీవీ ప్యాట్లతో గ్రామాలకు వెళ్తున్న సిబ్బంది